



# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 శుక్రవారం 12-06-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వేల : 04





## ప్రధాని కారులో చైనా నిఘా పరికరమా?

- బ్రిటన్ ప్రధాని కారులో ట్రాకర్ ఆరోపణ
- చైనాకు డేటా వెళ్లిందని వాదన
- పార్లమెంట్‌లో మాజీ దౌత్యవేత్త వ్యాఖ్యలు
- స్పందించడానికి బ్రిటన్ ప్రభుత్వం నిరాకరణ



బ్రిటన్‌లో చైనా గూఢచర్యం ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. ప్రధాని అధికారిక కారులో చైనాకు సమాచారాన్ని పంపగలిగే - మిగతా 2 లో

## పీవోకేలో కుప్పకూలిన పాక్ ఆర్మీ హెలికాప్టర్

ప్రయాణిస్తున్న వారంతా మృతి

- పీవోకేలో కుప్పకూలిన పాకిస్థాన్ ఆర్మీ హెలికాప్టర్
- సాంకేతిక లోపంతోనే ప్రమాదం జరిగిందని తెలిపిన పాక్ సైన్యం
- ప్రమాదంలో హెలికాప్టర్‌లోని సిబ్బంది అందరూ మృతి



పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో బుధవారం ఘోర ప్రమాదం సంభవించింది. ముజఫరాబాద్ సమీపంలో పాకిస్థాన్ సైన్యానికి చెందిన - మిగతా 2 లో

## 2047 వరకు మోదీయే ప్రధానిగా కొనసాగాలి



- ప్రధానిగా నెహ్రూ రికార్డును మోదీ బద్దలు కొట్టారన్న బండి సంజయ్
- అత్యధిక కాలం ప్రధానిగా మోదీ పేరు లిఖించబడిందని హర్షం
- మీనాక్షి నటరాజన్ వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిదని వ్యాఖ్య

భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కొనియాడారు. కరీంనగర్‌లో ఏర్పాటు - మిగతా 2 లో

## తెలంగాణ కేసు ఎఫెక్ట్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు



- మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు
- హైదరాబాద్ కోర్టు కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని ఆరోపణలు
- దీనిని ప్రజాస్వామ్య హత్యగా అభివర్ణించిన కాంగ్రెస్ పార్టీ
- నామినేషన్ రద్దుతో ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక
- లైంగిక వేధింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని మీనాక్షిపై ప్రైవేట్ కంప్లైంట్

కాంగ్రెస్ సీనియర్ నాయకుతెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. - మిగతా 2 లో

# ఫ్యూచర్ సిటీకి తొలి అడుగు

- కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్
- హైదరాబాద్‌ను ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతామని ప్రకటన
- అభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు
- చెరువుల ఆక్రమణలు తొలగించి 'లేక్ ఎకానమీ' అభివృద్ధి చేస్తామని వెల్లడి



తెలంగాణను ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వాస్తవరూపం దాల్చుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు రాష్ట్ర భవిష్యత్తు ముఖచిత్రాన్ని మార్చబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కేవలం 150 రోజుల రికార్డు సమయంలో ఫ్యూచర్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ భవనాన్ని పూర్తి చేయడం ప్రభుత్వ

# మోదీ రికార్డుపై ఇటలీ ప్రధాని అభినందనలు

మరోసారి వైరల్ అయిన 'మెలోడీ'

- భారత ప్రధానిగా అత్యధిక కాలం పనిచేసినందుకు మోదీకి ఇటలీ ప్రధాని అభినందనలు
- ఇరు దేశాల ప్రజల కోసం కలిసి పనిచేస్తామని జార్జియా మెలోనీ ప్రకటన
- భారత్-ఇటలీ మధ్య 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం'పై చర్చ
- సోషల్ మీడియాలో మరోసారి ట్రెండింగ్‌గా మారిన చవీవశ్రీశీంఱ హ్యాష్‌ట్యాగ్
- మోదీకి 'మెలోడీ' టోఫీ గిఫ్ట్‌గా ఇచ్చిన మెలోనీ.. ఆసక్తికర వీడియో వైరల్



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ బుధవారం ప్రత్యేక అభినందనలు తెలిపారు. భారత చరిత్రలో అత్యధిక కాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానిగా మోదీ నిలవడంపై

## మోదీ సరికొత్త చరిత్ర రాష్ట్రపతి అభినందనలు



- వరుసగా అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా మోదీ రికార్డు
- ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్న మోదీ
- మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్న రాష్ట్రపతి

భారత రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ - మిగతా 2 లో

## బెంగాల్‌లో ఓటమి ఎఫెక్ట్ కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం?



- సోనియాతో మమత భేటీ తర్వాత రాహుల్‌తో అభిషేక్ సమావేశం
- విలీనంపై ఊపందుకున్న ఊహాగానాలు
- బెంగాల్ ఎన్నికల్లో ఓటమితో టీఎంసీలో తీవ్ర సంక్షోభం
- విలీనం వార్తలను ఖండించిన తృణమూల్ కాంగ్రెస్ వర్గాలు

జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్ - మిగతా 2 లో

## ఉత్తర, దక్షిణ విభజన, తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకతపై పవన్ కల్యాణ్ స్పందన



- ఉత్తర-దక్షిణ విభజన వాదం దేశానికి ప్రమాదకరమని పవన్ హెచ్చరిక
- తొలిసారిగా ఏఎన్ఐకి ఇచ్చిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు
- రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టవద్దు
- ఏపీకి రూ. 7,707 కోట్లు కేటాయించిన కేంద్రానికి ధన్యవాదాలు
- తాను తెలంగాణను ఎప్పుడూ వ్యతిరేకించలేదన్న పవన్ కల్యాణ్
- విభజన జరిగిన తీరును మాత్రమే వ్యతిరేకించినట్లు వెల్లడి

ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ధోరణులు - మిగతా 2 లో

# ప్రధానిగా మోదీ రికార్డ్ చంద్రబాబు, నారా లోకేశ్ స్పందన

- సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగుతున్న మోదీకి చంద్రబాబు, లోకేశ్ అభినందనలు
- దేశ గతిని మార్చిన గొప్ప నేతగా మోదీని అభివర్ణన
- సంక్షేమం, అభివృద్ధిని మోదీ సమన్వయం చేశారన్న సీఎం
- వికసిత భారత్ లక్ష్యానికి అనుగుణంగా స్వర్ణాంధ్ర నిర్మిస్తామని వెల్లడి
- మోదీ ఘనత అనితరసాధ్యమని లోకేశ్ వ్యాఖ్య
- మోదీ నాయకత్వంలో భారత్ అజేయశక్తిగా నిలిచిందని ప్రశంస



ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగుతూ ఒక చారిత్రక మైలురాయిని అందుకున్న సందర్భంగా

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాదం

24 గంటల్లోనే చెప్పిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్



- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున చెక్కులు అందించిన మంత్రి
- ఒక్కో కుటుంబానికి రూ. 1.72 కోట్ల వరకు ప్రయోజనాలు, ఉద్యోగం ఇస్తామన్న పవన్
- ప్రమాద కారణాలపై కేంద్ర ఉక్కుశాఖ త్రిసభ్య కమిటీ విచారణ ప్రారంభం
- రూ. 120 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపుతూనే ఉంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 9కి చేరింది. ప్రమాదంలో తీవ్రంగా - మిగతా 2 లో

# విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాదం

మొదటిపేజీ తరువాయి – గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పైడిరాజు అనే మరో ఉద్యోగి ఇవాళ ఉదయం ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతో ప్లాంట్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన సహాయక చర్యలు వేగంగా అమలవుతున్నాయి. మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ బాధిత కుటుంబాలను పరామర్శించి, ఇచ్చిన మాట ప్రకారం 24 గంటలు గడవకముందే మంత్రి లోకేశ్ చర్యలు చేపట్టారు. మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం కింద రూ. 25 లక్షల చొప్పున చెక్కులను స్వయంగా అందించారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు, క్షతగాత్రులకు రూ. 10 లక్షలు అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. దీనికి అదనంగా రెగ్యులర్ ఉద్యోగి కుటుంబానికి అన్ని ప్రయోజనాలు కలిపి రూ. 1.72 కోట్లు, ఒప్పంద ఉద్యోగి కుటుంబానికి రూ. 45 లక్షలు అందుతాయని వివరించారు. మృతుడు శాశ్వత ఉద్యోగి అయినా, ఒప్పంద ఉద్యోగి అయినా వారి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని, వారి పిల్లల చదువుల బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపేందుకు కేంద్ర ఉక్కుశాఖ ఇప్పటికే త్రిసభ్య కమిటీని నియమించింది. బొకారో సెయిల్ డైరెక్టర్ ప్రియరంజన్ నేతృత్వంలోని ఈ కమిటీ ప్రమాద స్థలాన్ని పరిశీలించింది. మరో రెండు రోజుల పాటు విశాఖలోనే ఉండి ప్రమాదానికి గల కారణాలను శోధించనుంది. ఈ దుర్ఘటన కారణంగా స్టీల్‌ప్లాంట్‌కు భారీ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. రెండు రోజుల పాటు ఉత్పత్తి నిలిచిపోవడంతో సుమారు రూ. 100 కోట్లు, యంత్ర పరికరాలు దెబ్బతినడం వల్ల మరో రూ. 20 కోట్లు, మొత్తంగా రూ. 120 కోట్లకు పైగా నష్టం జరిగిందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎస్ఎంఎస్–1లోని ఒక మిషన్ ఆగిపోగా, మిగిలిన ఐదు మిషన్లతో ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# 2047 వరకు మోదీయే ప్రధానిగా కొనసాగాలి

మొదటిపేజీ తరువాయి – చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన అరుదైన రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని హర్షం వ్యక్తం చేశారు. "రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. ఆయన తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్ఠలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా కేంద్ర ఎన్నికల కమిషన్ (జుజ×) పరిధిలోని అంశమని స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ జోక్యం ఏమీ లేదని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# ఫ్యూచర్ సిటీకి తొలి అడుగు

మొదటిపేజీ తరువాయి – చిత్తశుద్ధికి, వేగానికి నిదర్శనమని ముఖ్యమంత్రి తెలిపారు. రాబోయే ఎనిమిదేళ్లలో ఫ్యూచర్ సిటీని న్యూయార్క్, టోక్యో, సింగపూర్ వంటి అంతర్జాతీయ నగరాలకు దీటుగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్య సాధనలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్, జీనోమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్ విస్తరించడం వల్లే ప్రపంచ పటంలో నగరానికి ప్రత్యేక స్థానం లభించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు తిరస్కరించిన ఆ పార్టీ, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తే రాజకీయంగా మరింత కనుమరుగవుతుందని హెచ్చరించారు. ఇటీవల కురిసిన వర్షాలకు హైదరాబాద్‌లో రహదారులు జలమయం కావడాన్ని ప్రస్తావిస్తూ.. చెరువులు, నీటి వనరులు ఆక్రమణలే ఇందుకు ప్రధాన కారణమని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన భూకబ్జాలను తొలగించి, చెరువులను పునరుద్ధరించడం ద్వారా 'లేక్ ఎకానమీ'ని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ ఏడాది డిసెంబర్‌లో మరో గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ నగరాన్ని నిరంతరం విస్తరించడం వల్లే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలు బంగారం ధరను మించిపోయాయని పేర్కొన్నారు. ఆనాటి నిజాం రాజులు, కులీకుతుబ్‌షాలు హైదరాబాద్ నగరాన్ని అనేక పర్యాయాలు విస్తరించారని గుర్తుచేశారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని, ఇలాగే వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ముఖ్యమంత్రి విమర్శించారు.

# ప్రధాని కారులో చైనా నిఘా పరికరమా?

మొదటిపేజీ తరువాయి – ట్రాకింగ్ పరికరం గుర్తించారన్న సంచలన వాదన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం పార్లమెంటరీ కమిటీ సమావేశంలో ప్రస్తావనకు రావడంతో రాజకీయ వర్గాల్లో కలకలం రేగింది. ఈ ఆరోపణలను బ్రిటన్‌కు చెందిన మాజీ దౌత్యవేత్త చార్ల్స్ పార్టన్ పార్లమెంట్ సభ్యుల ముందు వెల్లడించారు. 2022లో ప్రభుత్వ వాహనాల భద్రతా తనిఖీల సమయంలో ప్రధాని ఉపయోగించిన కారులో అనుమానాస్పద పరికరం బయటపడిందని చెప్పారు. ఆ పరికరం సెల్యులార్ మాడ్యూల్ ద్వారా చైనాకు డేటాను పంపుతున్నట్లు గుర్తించారని పేర్కొన్నారు. సెల్యులార్ మాడ్యూల్స్ అనేవి మొబైల్ నెట్‌వర్క్‌ల ద్వారా సమాచారాన్ని పంపే ఎలక్ట్రానిక్ పరికరాలు. ప్రస్తుతం కార్లు, విమానాలు, స్మార్ట్ పరికరాల్లో ఇవి విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. చైనాలో తయారైన ఓ సీల్డ్ కంపోనెంట్‌లో ఈ పరికరం దాచినట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణల్లో పేర్కొన్న కారు ఏ ప్రధాని ఉపయోగించిందన్న విషయం స్పష్టంగా తెలియరాలేదు. ఆ సమయంలో బ్రిటన్‌లో బోరిస్ జాన్సన్, లిజ్ ట్రస్, రిషి సునాక్ ప్రధానులుగా పనిచేశారు. ఈ ఆరోపణలపై బ్రిటన్ ప్రభుత్వం అధికారికంగా స్పందించలేదు. భద్రతకు సంబంధించిన అంశాలపై వ్యాఖ్యానించబోమని మాత్రమే తెలిపింది. ప్రధాని భద్రతను పర్యవేక్షించే మెట్రోపాలిటన్ పోలీసులు కూడా ఇదే వైఖరి అవలంబించారు. మరోవైపు చైనా ఈ ఆరోపణలను ఖండించింది. ఇవన్నీ నిరాధారమైన వదంతులేనని పేర్కొంది. చైనా సంస్థలపై బురదజల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించింది. అయితే ఈ ఘటనతో ప్రభుత్వ వాహనాలు, కీలక మౌలిక సదుపాయాల్లో ఉపయోగిస్తున్న విదేశీ సాంకేతిక పరికరాల భద్రతపై బ్రిటన్‌లో చర్చ మొదలైంది.

# పీవోకేలో కుప్పకూలిన పాక్ ఆర్మీ హెలికాప్టర్



మొదటిపేజీ తరువాయి – ఎంఐ–17 హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న సిబ్బంది అందరూ మరణించినట్లు పాక్ సైన్యం ధ్రువీకరించింది. పాకిస్థాన్ మిలిటరీ మీడియా విభాగం ఈ ఘటనపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. సాంకేతిక లోపం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది అందరూ అమరులయ్యారని పేర్కొంది. అయితే, మృతుల సంఖ్యను అధికారికంగా వెల్లడించలేదు. ప్రమాద వార్త అందిన వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టేందుకు ఒక విచారణ కమిటీని నియమించినట్లు ఐఎస్‌పీఆర్ తెలిపింది. ప్రాథమిక నివేదికల ప్రకారం, ఈ ప్రమాదంలో సుమారు 21 మంది భద్రతా సిబ్బంది మరణించినట్లు తెలుస్తోంది. నీలం లోయ సెక్టార్‌కు అదనపు బలగాలను తరలిస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే హెలికాప్టర్ కూలిపోయిందని, ప్రమాద స్థలంలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనపై పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రస్తుతం ముజఫరాబాద్ ప్రాంతంలో నిరసనల కారణంగా ఉద్రిక్త వాతావరణం నెలకొన్నప్పటికీ, ఈ ప్రమాదానికి, స్థానిక ఆందోళనలకు ఎలాంటి సంబంధం లేదని సైన్యం స్పష్టం చేసింది. గతంలో 2025 సెప్టెంబర్‌లో గిల్గిత్–బల్టిస్థాన్ పరిధిలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఐదుగురు సైనికులు మృతి చెందారు.

# ఉత్తర, దక్షిణ విభజన, తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకతపై పవన్ కల్యాణ్ స్పందన

మొదటిపేజీ తరువాయి – దేశ సమగ్రతకు అత్యంత ప్రమాదకరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి విభజనవాద ధోరణులు దేశ శ్రేయస్సుకు ఏమాత్రం శ్రేయస్కరం కావని ఆయన స్పష్టం చేశారు. తాను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఎన్నడూ వ్యతిరేకించలేదని, కేవలం విభజన జరిగిన అశాస్త్రీయ విధానాన్ని మాత్రమే తప్పుబట్టానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. తొలిసారిగా ఆయన ఢిల్లీలో ఏఎన్ఐ వార్తాసంస్థ ఎడిటర్ స్మితా ప్రకాశ్‌తో నిర్వహించిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలు, పరిపాలన, వ్యక్తిగత అంశాలతో పాటు పలు జాతీయ అంశాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. సుమారు 84 నిమిషాల పాటు సాగిన ఈ ఇంటర్వ్యూలో పవన్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న నాయకులు ఒక ప్రాంతాన్ని మరో ప్రాంతంతో పోల్చి ప్రజల మధ్య వైషమ్యాలు పెంచడం సరికాదన్నారు. గతంలో కొందరు నేతలు తనను హైదరాబాద్ రావొద్దని అన్నారని గుర్తుచేస్తూ, అదే తర్కాన్ని పాటిస్తే రాహుల్ గాంధీ వంటి జాతీయ నాయకులను కూడా కొన్ని ప్రాంతాలకు వెళ్లవద్దని చెప్పాల్సి ఉంటుందని, ఇటువంటి సంకుచిత రాజకీయాలు దేశానికి తగవని హితవు పలికారు. 570కి పైగా సంస్థానాలను విలీనం చేసి భారతదేశాన్ని పటిష్ఠం చేసిన చరిత్రను స్మరిస్తూ, విభజనవాదం దేశ ఐక్యతకు గొడ్డలిపెట్టు అని ఆయన అభిప్రాయపడ్డారు. 'వీబీ జీ రామ్ జీ' పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,707.21 కోట్లు కేటాయించినందుకు పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా రాష్ట్రాలకు అందిన నిధుల్లో ఇది మూడో అత్యధిక కేటాయింపు అని ఆయన పేర్కొన్నారు. ఈ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని పవన్ కల్యాణ్ తెలిపారు. తెలంగాణలో కూడా తమ పార్టీ పోటీ చేయాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారని వెల్లడించారు. ఈ దేశంలో పౌరులు ఎవరైనా, ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఇంటర్వ్యూలో భాగంగా తెలంగాణపై తన భవిష్యత్ ప్రణాళికలు, ఆధ్యాత్మిక విశ్వాసాలు, ఉచిత పథకాల ప్రభావం, భాషా రాజకీయాలు, ఐటీ రంగంలో ఉద్యోగాల కల్పన వంటి అనేక అంశాలపై పవన్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్డీయే సమావేశాల నిమిత్తం ఢిల్లీలో ఉన్న తరుణంలో ఆయన ఈ పాడ్‌కాస్ట్‌లో పాల్గొనడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

# ప్రధానిగా మోదీ రికార్డ్... చంద్రబాబు, నారా లోకేశ్ స్పందన

మొదటిపేజీ తరువాయి – మోదీకి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కేవలం దేశాన్ని పాలించడమే కాకుండా, దాని గతిని మార్చే కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరని చంద్రబాబు కొనియాడారు. గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా 4,399 రోజులు ప్రధానిగా సేవలందించారని, ఈ ప్రయాణంలో ప్రతి స్థాయిలో భారతదేశాన్ని మార్చడానికి విశేషంగా కృషి చేశారని చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్యుడి జీవితం నుంచి ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠ వరకు ప్రతి అంశంలోనూ ఆయన ముద్ర ఉందని వివరించారు. "ఇంట్లోని మంచినీటి కుళాయి నుంచి చంద్రయాన్ విజయం వరకు, పొలంలోని రైతు ఆకాంక్షల నుంచి సరిహద్దులోని సైనికుడి ధైర్యం వరకు.. ప్రగతి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా మోదీ చూశారు" అని అన్నారు. బలహీన వర్గాలకు మద్దతిస్తూనే, ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధికి బాటలు వేయడం ఆయన పాలనలోని ప్రత్యేకత అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మోదీ నాయకత్వంలో నేడు భారతదేశం తన భవిష్యత్తుపై మరింత విశ్వాసంతో, లక్ష్యాలపై మరింత ఆశావహ దృక్పథంతో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున మోదీకి మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. వికసిత భారత్ అనే మోదీ దార్శనికతకు అనుగుణంగా స్వర్ణాంధ్రను నిర్మించేందుకు తాము కట్టుబడి ఉన్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### మోదీ రికార్డు అనితరసాధ్యం: నారా లోకేశ్

ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి కొనసాగుతుండడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వరుసగా ఎన్నికై, దేశాన్ని అత్యధిక కాలం పాలించిన నేతగా మోదీ నిలవడం చరిత్రాత్మకమని అన్నారు. ఈ విషయంపై నారా లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, "మన దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించి మోదీ నెలకొల్పిన ఈ రికార్డు అనితరసాధ్యం" అని కొనియాడారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక అజేయశక్తిగా సగర్వంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవకాశాలు, గౌరవం కల్పించడంతో పాటు, దేశాన్ని స్వావలంబన, సాధికారత దిశగా నడిపించిన ఘనత మోదీకే దక్కుతుందని లోకేశ్ ప్రశంసించారు. మోదీ సమర్థవంతమైన నాయకత్వానికి జేజేలు పలుకుతున్నట్లు ఆయన తన ప్రకటనలో వివరించారు.

# తెలంగాణ కేసు ఎఫెక్ట్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు

మొదటిపేజీ తరువాయి – మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఆమె దాఖలు చేసిన నామినేషన్ మంగళవారం తిరస్కరణకు గురైంది. హైదరాబాద్‌లోని ఒక కోర్టులో తనపై నమోదైన ప్రైవేట్ ఫిర్యాదు వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించలేదన్న అభ్యంతరాల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి ఈ నిర్ణయం తీసుకున్నారు.

**ఏమిటీ కేసు?**

2025లో హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ మాజీ మహిళా కార్పొరేటర్ ఒకరు మీనాక్షి నటరాజన్‌పై ప్రైవేట్ ఫిర్యాదు దాఖలు చేశారు. తనను వేధించిన అతడిపై 2022, మే నెల 7న పంజాగుట్ట, 2023 జూన్ 28న బెంగళూరులోని కుబ్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయని ఫిర్యాదుదారు వెల్లడించారు. తనను వేధించిన నాయకుడిని అరెస్టు చేయాలంటూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద బాధితురాలు నిరసనకు దిగారు. దీంతో ఆరోపణలు ఎదుర్కొన్న నాయకుడి జిల్లా కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అయితే అతడిపై చర్యలు తీసుకోవాలని పార్టీకి అనేకమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని బాధితురాలు నాడు ఆరోపించారు. మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకువెళ్తే అతడిని సస్పెండ్ చేశామని చెప్పారని, కానీ సస్పెన్షన్‌కు సంబంధించిన ధృవపత్రం ఇవ్వలేదని తెలిపారు. ఆ తర్వాత కూడా ఆయన పార్టీలో క్రియాశీలకంగా కనిపించినట్లు బాధితురాలు ఆరోపించారు. ఈ కేసులో మీనాక్షిని నాలుగో ప్రతివాదిగా చేర్చడంతో కోర్టు ఆమెకు నోటీసులు జారీ చేసింది. మధ్యప్రదేశ్‌లో రాజ్యసభ నామినేషన్ల పరిశీలన సందర్భంగా బీజేపీ ఈ అంశాన్ని లేవనెత్తింది. మీనాక్షి నటరాజన్ అఫిడవిట్‌లో కీలక సమాచారాన్ని దాచిపెట్టారని అభ్యంతరం వ్యక్తం చేసింది. బీజేపీ వాదనతో ఏకీభవించిన రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను రద్దు చేశారు. దీంతో బీజేపీ అభ్యర్థులు తరుణ్ చుగ్, రజనీశ్ అగర్వాల్, మహేశ్ కేవత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇది "ప్రజాస్వామ్య హత్య" అని కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్ వంటి అగ్రనేతలు మండిపడ్డారు. కాగా, బుధవారం మీనాక్షి నటరాజన్ ఎన్నికల సంఘాన్ని కలిసి తన వివరణ ఇచ్చారు. సదరు నోటీసు కేవలం ప్రాథమిక విచారణ దశలో ఉందని, ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం దానిని అఫిడవిట్‌లో వెల్లడించాల్సిన అవసరం లేదని ఆమె వాదించారు. ఈ వ్యవహారం ఇరు పార్టీల మధ్య రాజకీయ ఉద్రిక్తతలను మరింత పెంచింది.

# బెంగాల్‌లో ఓటమి ఎఫెక్ట్.. కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం?

మొదటిపేజీ తరువాయి – పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీతో భేటీ అయిన మరుసటి రోజే, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. బుధవారం ఢిల్లీలోని 10 జన్?పథ్‌లో దాదాపు 90 నిమిషాల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ భేటీ, కాంగ్రెస్‌లో తృణమూల్ విలీనం కానుందనే ఊహాగానాలకు మరింత బలం చేకూర్చింది. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో బీజేపీ 208 స్థానాలతో అధికారాన్ని దక్కించుకోగా, టీఎంసీ కేవలం 80 సీట్లకే పరిమితమైంది. ఈ ఓటమి అనంతరం పార్టీలో తీవ్ర అసమ్మతి చోటుచేసుకుంది. పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడుతుండటంతో టీఎంసీ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ అగ్రనాయకత్వంతో టీఎంసీ నేతల వరుస భేటీలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం, ఈ సమావేశాల్లో ప్రధానంగా బెంగాల్‌లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, 'ఇండియా' కూటమిని పటిష్టం చేసే వ్యూహాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. కూటమిలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని అంగీకరించేందుకు టీఎంసీ సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే, విలీన ప్రతిపాదన తృణమూల్ కాంగ్రెస్ నుంచే రావాలని, తమ వైపు నుంచి ఎలాంటి ఒత్తిడి లేదని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, విలీనం వార్తలను తృణమూల్ కాంగ్రెస్ వర్గాలు తీవ్రంగా ఖండించాయి. ఇవన్నీ కేవలం నిరాధారమైన పుకార్లేనని కొట్టిపారేశాయి. రాహుల్–అభిషేక్ భేటీలో విలీనం ప్రస్తావనే రాలేదని, కేవలం బెంగాల్ రాజకీయాలు, కూటమి భవిష్యత్తు వ్యూహాలపైనే చర్చించారని పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. కాగా, మమతా బెనర్జీ గతంలో కాంగ్రెస్‌తో విభేదించి 1998లో తృణమూల్ కాంగ్రెస్‌ను స్థాపించిన విషయం తెలిసిందే.

# మోదీ సరికొత్త చరిత్ర.. రాష్ట్రపతి అభినందనలు



మొదటిపేజీ తరువాయి – దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా అత్యధిక కాలం పాలించిన అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించి మోదీ ఈ ఘనత సాధించారు. 2014 మే 26న తొలిసారి బాధ్యతలు చేపట్టిన మోదీ, నేటితో (బుధవారం) ప్రధానిగా వరుసగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. గతంలో నెహ్రూ ఎన్నికైన ప్రధానిగా వరుసగా 4,398 రోజులు (1952 మే 13 నుండి 1964 మే 27 వరకు) పనిచేయగా.. ఇప్పుడు మోదీ ఆ రికార్డును దాటేశారు. ఈ జాబితాలో ఇందిరాగాంధీ (4,077 రోజులు) మూడో స్థానంలో ఉన్నారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ చారిత్రాత్మక మైలురాయి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి ఈ సుదీర్ఘ పాలనే నిదర్శనమని రాష్ట్రపతి కొనియాడారు. ఆయన హయాంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోందని, అట్టడుగు స్థాయి ప్రజలకు సైతం సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రశంసించారు. ముఖ్యంగా ఆదివాసీల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం–జన్మన్', 'ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్' వంటి పథకాలకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని ముర్ము వెల్లడించారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ దార్శనికతతో ప్రధాని మోదీ దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తారని, ఆయన స్ఫూర్తిదాయక ప్రస్థానం భావితరాల్లో భారత ప్రజాస్వామ్యంపై నూతన విశ్వాసాన్ని నింపుతుందని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు.

# మోదీ రికార్డుపై ఇటలీ ప్రధాని అభినందనలు



మొదటిపేజీ తరువాయి – ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ప్రజలకు కొత్త అవకాశాలు సృష్టించేందుకు మోదీతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. బుధవారం నాటికి ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్న మోదీ, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించారు. "భారత చరిత్రలో అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానిగా నిలిచిన నరేంద్ర మోదీకి అభినందనలు. ఇటీవల రోమ్‌లో మరోసారి మిమ్మల్ని కలవడం సంతోషాన్నిచ్చింది. మన దేశాలు, మన ప్రజల కోసం భవిష్యత్తులో కొత్త అవకాశాలు సృష్టించేలా 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' ప్రారంభించడం ఆనందంగా ఉంది" అని మెలోనీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. గత నెల మేలో ప్రధాని మోదీ ఇటలీలో రెండు రోజుల పాటు పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో ఆయన ఇటలీ ప్రధాని మెలోనీ, అధ్యక్షుడు సెర్గియో మట్టరెల్లాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచాలని నిర్ణయించారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్షం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, విద్య, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని నేతలిద్దరూ అంగీకరించారు. రక్షణ ఉత్పత్తుల రూపకల్పన, అభివృద్ధి, ఉత్పత్తిలో సహకారం కోసం కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ, మెలోనీకి సరదాగా 'మెలోడీ' టోఫీ ప్యాకెట్‌ను బహుమతిగా ఇచ్చారు. ఈ అనధికారిక, నవ్వుల మధ్య సాగిన సంభాషణను ఇటలీ ప్రధాని తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "ప్రధాని మోదీ మాకు ఒక బహుమతి తెచ్చారు. అది చాలా మంచి టోఫీ.. మెలోడీ" అని ఆమె ఆ వీడియోలో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో 'మెలోడి' (చవీవశ్రీశీసఱ) అనే హ్యాష్‌ట్యాగ్ ఎంతో ప్రాచుర్యం పొందింది. ఇద్దరు నేతల పేర్లలోని మొదటి అక్షరాలను కలిపి సృష్టించిన ఈ పదం, వారి మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధానికి ప్రతీకగా నిలుస్తోంది. అంతర్జాతీయ వేదికలపై వారి మధ్య జరిగే సరదా సంభాషణలు తరచూ వైరల్ అవుతూ, భారత్–ఇటలీ సంబంధాలు బలపడుతున్నాయనడానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## వైకుంఠధామం ప్రహారీ గోడకు భూమి పూజ..

సర్పంచ్ మునగపాటి నవీన్.



**మహేశ్వరం, జూన్ 11, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** మహేశ్వరం వైకుంఠధామం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కై ఎంపీ నిధులు 10 లక్షల రూపాయలతో భూమి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ.. గ్రామంలో అంతిమ సంస్కారాలు ఘనంగా నిర్వహించేందుకు వైకుంఠధామం లో అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వైకుంఠధామం స్థలాలు కబ్జాలకు గురికాకుండా ఉండేందుకే ప్రహరీ గోడలను నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్ వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవుల కాడి కిష్టమ్మ, సంజీవ, ఎస్ కే ఆజాం, స్వాతి, శాలిని, పరమేష్, శ్రీశైలం, వీరి బాబు, స్వప్న, రూకేష్, చంద్రమౌళి, సున్నం కృష్ణ, శ్రీశైలం ,దేశముఖ్ సంజయ్, నరేందర్, యాదయ్య, నరసింహ, శ్రీకాంత్ పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

## సప్త సముద్రాలు దాటిన మానవత్వం



**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు::** ప్రాణపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి 60000 రూపాయల అర్థిక సహాయం మంచిర్యాల జిల్లా ప్రాంతానికి చెందిన కళాకారుడు కోదాది సోమశేఖర్ కొడుకు విజయ్ చంద్ర ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉంటే నిమ్మల సాగర్ ద్వారా విషయాన్ని తెలుసుకొని తోటి తెలుగువారికి అండగా నిలవాలని సప్త సముద్రాల ఆవల ఉన్న మానవత్వాన్ని చాటుకున్న పడమటింటి శ్యాంసుందర్ మరియు వారి కుమారుడు శ్రేయాష్,బిల్డర్ సత్యవర్ధన్ ల ద్వారా కరీంనగర్ ఆకీర హాస్పిటల్ కి వచ్చి 60,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి విజయ్ చంద్రకు ప్రాణదాతగా నిలిచి వారి కుటుంబానికి కొండంత ధైర్యాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో నిమ్మల విశాల - సాగర్, కొప్పర్తి సురేందర్, గొడిసెల కృష్ణ,కొప్పర్తి రవీందర్ చొప్పదండి కిషన్లు ఇంతటి సహాయాన్ని అందించిన పడమటింటి శ్యాంసుందర్ గారి కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుకొచ్చే దాతలు 9515403107 నగులంమ్యాల కరుణశ్రీ నెంబర్ కి ఫోన్ పే చేయగలరని కోరారు.

## అగ్నిపత్ ఆర్మీకి నలుగురు దోమకొండ యువకులు ఎంపిక




**దోమకొండ -జూన్ 11.(పోరు తెలంగాణ న్యూస్:** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలశీ గొట్టుముక్కల దోమకొండ గ్రామాలకు చెందిన నలుగురు యువకులు అగ్నిపత్ ఆర్మీకి ఎంపిక అయ్యారు. వారు బండారు భాస్కర్,కూరపాటి శశాంక్, అబ్రబోయిన రణదీప్, పోతనేని ప్రవీణ్ ఎంపికైన వారిలో ఇద్దరు బండారు భాస్కర్,కూరపాటి శశాంక్ కు ఘనంగా శాలువాతో సన్మానించి స్వీటు తినిపించిన దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమాల్ గౌడ్. అనంతరం తిరుమల గౌడ్ మాట్లాడుతూ గతంలో గ్రంథాలయం చైర్మన్ గా వున్న రాజేశ్వర్ ఉన్నప్పుడు దోమకొండ గ్రంథాలయము సందర్శించినప్పుడు విద్యార్థులు కోచింగ్ సంబంధించిన బుక్స్ లేవు అనడం ద్వారా దాతల సహకారంతో ఒక్క లక్ష 80 వేల రూపాయలతో బుక్స్ ల ను దాతల సహకారంతో కొనివ్వడం జరిగిందని మరియు ప్రస్తుతం గ్రంథాలయం చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి దోమకొండకు గ్రంథాలయం కు సందర్శించినప్పుడు విద్యార్థుల కోరిక మేరకు మరియు కాంగ్రెస్ యువ నాయకులు ఇలియాస్ ఐ ఫై నెట్వర్క్ అందివ్వడం జరిగిందని మరియు 60 వేల బుక్సను దోమకొండ దాతల సహకారంతో కొనివ్వడం జరిగిందని ఈ సందర్భంగా మాట్లాడారు. కోచింగ్ ద్వారా విద్యార్థులు ఎంపిక అవ్వడం ద్వారామాజీ జెడ్పిటిసి తీగల తిరుమాల్ గౌడ్ సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీతారామ మధు, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు పిన్నం నాగేంద్ర వర్మ, నరసింహులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి 84500 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



**కామారెడ్డి-జూన్ 11-(పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గుర్జల్ గ్రామానికి చెందిన మంగరం శ్రీకాంత్ అనే ఫోటోగ్రాఫర్ అకాల మరణానికి చింతిస్తూ తన కుటుంబానికి 84500 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది గాంధారి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ యూనియన్ తరపున 40 వేల రూపాయలు కామారెడ్డి జిల్లాలోని పలు మండలాల ఫోటోగ్రాఫర్ల సహకారంతో 34500 వేల రూపాయలు చిత్రవర్ణం ఫ్రీ వెడ్డింగ్ స్టూడియో అధినేత నరసింహులు గారి తరఫున పదివేల రూపాయలు మొత్తంగా 84500 ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సమీర్ జిల్లా కోశాధికారి బద్దం రాజుజిల్లా ఉపాధ్యక్షులు దీకొండ శ్రీధర్ జిల్లా కార్యదర్శిలు శ్రీనివాస్ రమేష్ గాంధారి మండల యూనియన్ అధ్యక్షులు అనూప్ కార్యదర్శి శేఖర్ చిత్రవనం ఫ్రీ వెడ్డింగ్ స్టూడియో అధినేత నరసింహులు గాంధారి మండల ఫోటోగ్రాఫర్లు మరియు సదాశివ నగర్ మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది శ్రీకాంత్ గారి కుటుంబానికి ఆర్థిక సహాయానికి సహకరించిన వీరుపక్ష అధినేత రవి నేత్ర స్టూడియో ప్రసాద్ పూజా ల్యాబ్ రాజేష్ మరియు కామారెడ్డి జిల్లాలోని పలు మండలాల ఫోటోగ్రాఫర్లకు కామారెడ్డి జిల్లా యూనియన్ తరపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## మండలంలో పలు అభివృద్ధి పనుల ను ప్రారంభించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి..





**మహేశ్వరం, జూన్ 11, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గురువారం మహేశ్వరం మండల పరిధిలోని తూప్రాకుర్దు, సిరిగిరి పురం, డబిల్ గూడ గ్రామాలలో బిజెపి పార్టీ నాయకులతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు జై శ్రీ రామ్ అంటూనే మరోవైపు అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలిచిందని దేశ ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణలో బిజెపి ఒంటరిగా పోటీ చేసి ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా ప్రత్యేక చొరవతో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తపరిచారు. పునర్విభజనలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం రెండు నియోజకవర్గాలు లుగా మారనుందని తెలిపారు. రెండు నియోజకవర్గం స్థానంలో బిజెపి అభ్యర్థులే ఘనవిజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తపరిచారు. కేంద్రం ఇచ్చిన నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులతోనే పనులను సాగిస్తున్నారని అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రోడ్ల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు విడుదల చేశారని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి చేయలేకనే బిజెపి పార్టీపై నిందలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ నిధులతో మహేశ్వరం మండలంలో దాదాపుగా ఒక కోటి 25 లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. కందుకూరు మండలంలో 85 లక్షల నిధులతో పనులను చేపట్టినట్లు ఆయన గుర్తు చేశారు. కందుకూరు మండలంలో రోడ్లకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి 117 కోట్లు నిధులను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఒక కోటి 40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఒక తెలంగాణలోనే 55 లక్షల టన్నుల ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మహేశ్వరం మండలం సమీపంలో సిద్దాపూర్ కు డంపింగ్ యార్డ్ ను తరలించే ప్రయత్నం జరుగుతుందని దాన్ని విరమించుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మన్ సాన్ పల్లి వద్ద అన్ని కుల సంఘాలకు ఎన్నికల ముందు స్థలాలు ఇచ్చి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కడం జరిగిందని తెలిపారు. ఆ కుల సంఘాలకు ఎలాంటి సర్టిఫికెట్లు ఇవ్వలేదని, ఆ శిలాఫలకాలు వద్ద బిజెపి ఆధ్వర్యంలో త్వరలోనే పిండ ప్రధానం కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. అనంతరం డబిల్ గూడా లో సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య 8 లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్ ఫిల్టర్ ను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు టి.యాధిష్ రాష్ట్ర నాయకులు బసవ పాపయ్య గౌడ్, కడారి జంగయ్య యాదవ్, అనంతయ్య గౌడ్, సుదర్శన్ రెడ్డి, కుండే వెంకటేష్, మాధవాచారి, జిల్లా, మండల నాయకులు సుదర్శన్ యాదవ్, శ్రవణ్, రాంరెడ్డి, కాసాని వెంకటేష్ గౌడ్, సర్పంచులు తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్, బుగ్గని యాదమ్మ యాదయ్య, నేనావత్ రాజు నాయక్, వినోద్,ధార నరసింహ మాజీ సర్పంచులు రఘుపతి గౌడ్, కాసుల సురేష్, బుగ్గని శంకర్ నాయకులు సునీత రెడ్డి, దేశ్యా నాయక్, నాగరాజు, కృష్ణా నాయక్, మోతే యాదయ్య, పాండు నాయక్, హనుమంతు నాయక్, పంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ కి ఆయురారోగ్యాలు శక్తి విజయాలు కలగాలి..

చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.





**మహేశ్వరం, జూన్ 11, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అత్యధిక కాలం పాటు దేశానికి ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సందర్భంగా వారికి మరింత ఆయురారోగ్యాలు, శక్తి విజయాలు కలగాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం మహేశ్వరంలో ప్రసిద్ధిగాంచిన శివగంగ పుణ్యక్షేత్రంలో బిజెపి నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోడీ తన నాయకత్వం దూరదృష్టి ప్రజాసేవలో దేశ అభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్నారని ఆయన కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం అనేక విజయాలను సాధిస్తుందని తెలిపారు. ప్రపంచంలో హార్దిక వ్యవస్థలలో ఒకటిగా భారతదేశం ఎదుగుతుందని చెప్పారు. డిజిటల్ ఇండియా ద్వారా పారదర్శక పాలనకు నిదర్శనంగా ఉందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. చంద్రయాన్ త్రి విజయంతో అంతరిక్ష రంగంలో భారత ప్రతిష్టను పెంచడం జరిగిందని చెప్పారు. వికసిత భారత దేశ నిర్మాణంలో నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర నాయకులు బసవ పాపయ్య గౌడ్, కడారి జంగయ్య యాదవ్, అనంతయ్య గౌడ్, మిద్దే సుదర్శన్ రెడ్డి, కుండె వెంకటేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు టి. యాదీష్, మాధవాచారి, సుదర్శన్ యాదవ్, శ్రవణ్, మద్దిరామిరెడ్డి, కాసాని వెంకటేష్ గౌడ్, సర్పంచులు తుమ్మటి ఆండాలు కృష్ణ యాదవ్, బుగ్గని యాదమ్మ యాదయ్య, నేనావత్ రాజు నాయక్, వినోద్, ధార నరసింహ, మాజీ సర్పంచులు రఘుపతి గౌడ్, కాసుల సురేష్, బుగ్గని శంకర్ నాయకులు సునీత, దేశ్యానాయక్, నాగరాజు, కృష్ణా నాయక్, మోతే యాదయ్య, పాండు నాయక్, హనుమంతు నాయక్, పంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ ఆధ్వర్యంలో "ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం"

**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు::** వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన చెన్నూరు పట్టణ సి.ఐ. బన్సీ లాల్ తేధి (12-06-2026) న శుక్రవారము నాడు చెన్నూరు పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే "ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం" వాల్‌పోస్టర్‌ను గౌరవనీయులైన చెన్నూరు పట్టణ సి.ఐ. శ్రీ బాన్సీ లాల్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. చెన్నూరు పట్టణ సి.ఐ బన్సిలాల్ మాట్లాడు తు సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" -- మానవ శరీరంలో అన్ని అవయవాల కంటే కన్ను అత్యంత ప్రధానమైనది. చీకటిమయమైన జీవితాల్లో వెలుగులు నింపేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ వారు ముందుకు రావడం నిజంగా ప్రశంసనీయం. సమాజంలో ఎంతోమంది పేదలు సరైన ఆర్థిక వనరులు లేక, కంటి చూపు సమస్యలతో బాధపడుతూ చీకట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. అలాంటి వారికి ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం ఒక సంజీవని లాంటిది. డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యశాల (రేకుర్తి, కరీంనగర్) మరియు లయన్స్ క్లబ్ సంయుక్తంగా అందిస్తున్న ఈ ఉచిత సేవలు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం అని చెప్పారు. ఈ కార్యక్రమం యొక్క ప్రత్యేకత: ఉచిత పరీక్షలు ఢ ఆపరేషన్లు: కేవలం పరీక్షలు చేయడమే కాకుండా, ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించి ఆపరేషన్ కోసం తీసుకువెళ్లడం గొప్ప విషయం.

**మన వంతు బాధ్యతగా...**

ఇలాంటి సదవకాశాన్ని చెన్నూర్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి. మన చుట్టుపక్కల ఉన్న నిరుపేదలకు, వృద్ధులకు ఈ సమాచారాన్ని చేరవేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపడంలో మనమందరం భాగస్వామ్యులం అవుదాం. "సేవే మార్గం - మానవ సేవయే




మాధవ సేవ" అనే లయన్స్ క్లబ్ ఆశయానికి అభినందనలు తెలుపుతూ, ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము!

## హిందూ స్మశాన వాటిక నిర్మాణ పనులకు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూన్ 11 (పోరు తెలంగాణ న్యూస్);** మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం జరిగిన సాధారణ సమావేశంలో హిందూ స్మశాన వాటిక నిర్మాణ పనులకు సంబంధించిన అజెండా అంశానికి కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో స్మశాన వాటిక నిర్మాణ పనులను ఎస్.ఆర్. ఫౌండేషన్ ద్వారా చేపట్టే ప్రతిపాదనపై సభ్యులు చర్చించారు. అనంతరం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సదరు నిర్మాణ పనులను ఎస్.ఆర్. ఫౌండేషన్‌కు అప్పగించేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నిర్ణయంతో హిందూ స్మశాన వాటిక నిర్మాణ పనులకు మార్గం సుగమమైందని, పనులు త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని సమావేశ వర్గాలు తెలిపాయి. స్మశాన వాటిక అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.

**హెడ్‌లైన్ ప్రత్యామ్నాయాలు:**




హిందూ స్మశాన వాటిక నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ఎస్.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక నిర్మాణం, కౌన్సిల్ ఆమోదం.మున్సిపల్ సాధారణ సమావేశంలో కీలక నిర్ణయం.. స్మశాన వాటిక పనులకు ఏకగ్రీవ మద్దతు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గిరి కౌన్సిలర్స్ షేరు,అంజాద్,మహేష్,జావీద్



,నిట్టు గంగాధర్,మోతిలాల్, వాజీద్, సుల్తానా ఆన్వార్,వనిత రామ్మోహన్,కాళ్ళ రాజమణి గణేష్,తహశీనున్నిసా లడ్డు,తాటి లావణ్య ప్రసాద్,లలిత చిట్టి బాబు,అర్షిత,సావిత్రి సత్యం,సుల్తానా బేగం యునుస్, సుల్తానా సిద్దిక్,అఖిల, కో అష్షన్స్ గొనె సునీత శ్రీనివాస్, అలీ బిన్ అబ్దుల్లా ,అస్మా ముబాషీర్, బి ఆర్ ఎస్ కౌన్సిలర్స్ బిజెపి కౌన్సిలర్స్, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

జిల్లా ఎస్పీ యం .రాజేష్ చంద్ర, చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 11. (పోరు తెలంగాణ న్యూస్:) :** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం (వరల్డ్ డే అగనిస్ట్ చిల్డ్ లేబర్) సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, చేతుల మీదుగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి ఆటంకమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ మరియు మంచి భవిష్యత్తు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి సంవత్సరం జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణ మరియు వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదులు. వారిని పనుల్లో నిమగ్నం చేయడం వల్ల వారి శారీరక, మానసిక మరియు విద్యా అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతుంది. అందువల్ల 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ విధమైన పనుల్లోనూ నియమించరాదని ప్రభుత్వం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధిత శాఖలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, బాల కార్మికులను




గుర్తించి వారికి విద్యా అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా బాల కార్మికులను పనుల్లో పెట్టుకోకుండా, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. "బాల్యం చదువుకోడానికి పని చేయడానికి కాదు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని బాలల హక్కుల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గిరిజ, సీఎస్ఎం మమత, సంధ్యారాణి, విశ్వజ్యోతి తదితరులు పాల్గొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం ప్రతి చిన్నారికి విద్య, రక్షణ మరియు సంతోషకరమైన బాల్యం అందిద్దాం.

# కామారెడ్డి అభివృద్ధి , సమస్యలపై ఎజెండాలో చేర్చి సమావేశం నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ధి ప్రతినిధి, జూన్ 11 (పోరు తెలంగాణ న్యూస్);** కామారెడ్డి అబివృద్ధి పై, వార్డుల వారిగా సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఎజెండాలో చేర్చి పూర్తి స్థాయి ఎజెండా తో వారం రోజుల్లోగా మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయాలని కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ లు గురువారం డిమాండ్ చేశారు. మున్సిపల్ సమావేశం అనంతరం బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ నేడు జరిగిన మున్సిపల్ సమావేశంలో చైర్ పర్సన్ ప్రవేశ పెట్టిన ఏకైక ఏజెండా కామారెడ్డి పట్టణ హౌసింగ్ బోర్డు స్మశాన వాటిక అభివృద్ధి పనులను చేయటానికి కలెక్టర్ సూచన మేరకు ఎస్సార్ ఫౌండేషన్ వారికి అనుమతుల అంశానికి బీజేపీ పూర్తి మద్దతు తెలపడం జరిగింది. కానీ అభివృద్ధి ప్రారంభించే ముందు డి పీ ఆర్ మున్సిపల్ ముందు ఉంచాలన్నారు. అంతే కాకుండా నూతన మున్సిపల్ పాలక వర్గం ఏర్పాటు అయిన నాటి నుండి అభివృద్ధి పనులపై ఎలాంటి చర్చ జరగలేదని, పాత బిల్లులు ఇవ్వడంతోనే సమావేశాల కాలం గడిచిపోతుందని, వచ్చే రెండు మూడు రోజులు 49 వార్డు కౌన్సిలర్ ల ద్వారా వార్డు సమస్యలను తెలుసుకోవాలన్నారు. వాటిని ఆధారంగా చేసుకొని ఎజెండా తయారు చేసి మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయాలని బీజేపీ తరుపున కోరినట్లు తెలిపారు. అభివృద్ధి, సమస్యల పరిష్కారం గురించి ఆలోచించాలి ,కానీ బిల్లుల చెల్లింపుల గురించి సమావేశాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# దోమకొండ ఊరడమ్మకు గడికోట వారసులు బోనాల సమర్పణ...







ఊరడమ్మకు మొక్కులు

చెల్లించుకున్న కామినేని అనిల్ శోభన..

ఊరడమ్మ బోనాల సమర్పణలో పాల్గొన్న విదేశీయులు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూన్ 11 (పోరు తెలంగాణ న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గురువారం దోమకొండ గడికోట వారసుడు కామినేని అనిల్, శోభన లు దోమకొండ గ్రామస్తులతో కలిసి ఉరడమ్మకు బోనాలను సమర్పించారు. గత నాలుగు నెలల క్రితం ఊరడమ్మ ఉత్సవాల కోసం గ్రామస్తులకు సహకరించిన గడికోట వారసులు ప్రత్యేక బోనాలను అమ్మవారికి సమర్పించారు. గ్రామ పురవీధుల నుండి డప్పు వాయిద్యాలతో, గ్రామస్తుల సందడితో బోనాలను భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించి అనంతరం ఆనంద్ భవన్ వరకు తీసుకెళ్లారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సందడి చేశారు. దోమకొండ గడి కోట అభివృద్ధి తరుపున నిర్వహిస్తున్న ఆనంద్ భవన్ లో చిన్నారులను పలకరించి ఫోటోలు తీసుకున్నారు. గ్రామస్తులతో కలిసి ఫోటోలు తీసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని అన్నారు. దోమకొండ గడికోట వారసులతో పాటు విదేశీయులు ఉత్సవాలను, ట్రస్ట్ పనులను, కోటను తిలకించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ సర్పంచ్ హరే ని నరసయ్య, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ తో పాటు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమలగౌడ్, జిపి పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలోనే ఉత్తీర్ణ శాతం ఎక్కువ


ప్రిన్సిపాల్ అమరేందర్




**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో గురువారం వెలువడిన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫలితాలలో ద్వితీయ సంవత్సరంలో 95% ఉత్తీర్ణతను, ప్రథమ సంవత్సరంలో 85% ఉత్తీర్ణతను సాధించినట్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఓదెల ప్రిన్సిపాల్ చకిలం అమరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలకు మంచి ఉత్తీర్ణత శాతాన్ని అందించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ పదవ తరగతి పాసైన మండల లో గల ప్రతి విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందవలసిందిగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను కోరారు. అలాగే స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు

# నేడు జరిగే డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి.



**మహేశ్వరం, జూన్ 11, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** నేడు జరిగే డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సహకార బ్యాంకు వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. వే టు న్యూస్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు 9866350536, 9966350536 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ సమస్యలను డయల్ యువర్ ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# ఘనంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు





**(పోరు తెలంగాణ కుత్బుల్లాపూర్ ప్రతినిధి దుర్గాప్రసాద్ ) జూన్ 11 :** టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ,నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు సుధీర్ రెడ్డి,రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం ,రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ,రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ అజయ్ రాజు ,జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు నియోజకవర్గ ముఖ్య నాయకులు,డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**పోరు తెలంగాణ ప్రతినిధి, మంచిర్యాల జిల్లా,జూన్ 11, 2026:** ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రత శాఖ అధికారి వాసురాం, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార భద్రత ప్రమాణాలను అందరూ పాటించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను ఆహార భద్రతా శాఖ అధికారులు పరీక్షించాలని తెలిపారు. ఆహార సంబంధిత వివిధ వ్యాపార సంస్థలలో కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు తమ కేంద్రంలో పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లకు ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ నమోదు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనామా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా,జూన్ 11, 2026:** సాదా బైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట మండలాలలోని తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ సాదా బైనమా దరఖాస్తుల పరిష్కరణలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ తదితర సేవల ద్వారా నిబంధనల ప్రకారం భూ సంబంధిత సేవలను వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్న దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, సూపర్వైజర్లు, ఎ ఈ ఆర్ ఓ లు పనుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరిన గైని శ్రీనివాస్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూన్ 11 (పోరు తెలంగాణ న్యూస్);** టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కవిత సమక్షంలో కామారెడ్డి జిల్లా టి ఆర్ ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో గురువారం చేరారు. కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కామారెడ్డి,పంచముఖి హనుమాన్ ఆలయ,మాజీ చైర్మన్ గైని శ్రీనివాస్ గౌడ్ బి ఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కామారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ లో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కవిత ఈ సందర్భంగా మాట్లాడుతు. టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగను ప్రతి గ్రామాన, మండలాల, జిల్లాలో జెండా గద్దెలు నిర్మించి జెండావిష్కరణ చేయాలని. కవిత గైని శ్రీనివాస్ గౌడ్ కు ఆదేశించారు. టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కామారెడ్డి నియోజకవర్గంలో కృషి చేయాలని కవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు రంగు నవీన చారి, సదాశివనగర్ మండల టిఆర్ఎస్ నాయకులు సాయ గౌడ్, సతీష్, సాయి కుమార్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ



**పోరు తెలంగాణ, ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ,జూన్11:** ఈనెల 21న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం కరపత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి,చిన్నారి హాస్పిటల్ అధినేత కే వి కృష్ణారావు తో కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ఆవిష్కరించారు.తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు ,25 వేల పెన్షన్ ,మరియు గౌరవం కోసం జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నక్క మహేష్, చందర్ నాయక్, మీసాల మహేష్ పాల్గొన్నారు.

# క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ ముందు టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి...


గాంధీభవన్ లో సంజాయిషీ ఇచ్చిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూన్ 11 (పోరు తెలంగాణ న్యూస్);** ఇటీవలే టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి షో కాస్ నోటీస్ రావడంతో గురువారం గాంధీ భవన్ లో క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై క్రమశిక్షణ కమిటీ సంఘం వైస్ చైర్మన్ శమ్మోహన్ ని కలిసి టి పి సి సి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సంజాయిశి ఇచ్చారు.ఆయన మాట్లాడుతూ,పార్టీకి నిర్ణయానికి కట్టుబడి ఉంటాను కామారెడ్డి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను అని పేర్కొన్నారు. వివిధ అంశాలలో సంబంధించిన ఫిర్యాదు పై అధిష్టానానికి సంజాయిషి ఇచ్చారు.

# గ్రంథాలయం, స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేయండి.

4వ వార్డు సభ్యుడు పూసల కిరణ్య బాబు.




భీమారం మండల కేంద్రంలో లైబ్రరీ, స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం సమర్పించారు. బుధవారం భీమారం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్న మంత్రి వివేక్ ను 4 వ వార్డు సభ్యుడు పూసల కిరణ్య బాబు, స్థానిక యువకులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రం లో గ్రంధాలయం లేకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ పడినప్పుడల్లా ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడం ఇబ్బందిగా ఉందని, కాబట్టి నిరుద్యోగ యువత కోసం గ్రంధాలయం స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి పత్రం ఇచ్చానని, ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించి గ్రంధాలయం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి తెలపడం జరిగిందని అన్నారు.


# డిప్యూటీ ఈవో పోస్టులకు బిఈడీ, ఎంఈడీ చేసిన వారికే అవకాశం కల్పించాలి

టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూన్ 11 (పోరు తెలంగాణ న్యూస్);** రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల క్రితం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టిజిపిఎస్సి ద్వారా విడుదల చేసిన డిప్యూటీ ఈవో పోస్టుల భర్తీలో విద్యార్హతను పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారికి కల్పించడం సరియైన నిర్ణయం కాదని,ఈ పోస్టు పాఠశాల విద్యకు సంబంధించినది కావున బిఈడీ, ఏంఈడీ చేసిన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బాలు ప్రభుత్వానికి కోరారు. ఈ దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది అభ్యర్థులు ఉన్నత విద్యను పూర్తి చేసుకున్నప్పటికీ వారికి అవకాశం కల్పించకుండా కనీస అర్హతగా పీజీని నిర్ణయించడం సరికాదని అన్నారు.20 సంవత్సరాల క్రితం ఉన్న నియామక విధి విధానాలనే ప్రస్తుతం యధాతధంగా అమలుపరిచే ప్రయత్నం చేయడం భవిష్యత్ విద్యావ్యవస్థను ఇబ్బందులకు గురి చేస్తుందని అభిప్రాయపడడం జరిగింది. వెంటనే ప్రభుత్వం నోటిఫికేషన్ లో మార్పులు చేపట్టాలని సూచించారు.

# అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టడమే నా ధ్యేయం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**అశ్వరావు పేట మే 11 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మరియు రాష్ట్ర మంత్రులను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కేటాయింపు గూర్చి ఎమ్మెల్యే జారే ఆదినారాయణఅంశాన్ని ప్రస్తావించారు డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క ని కలిసి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ కీలక అభివృద్ధి పనులకు, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించాలని కోరారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి సీతక్క ని కలిసి ఏజెన్సీ ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం మరియు గ్రామీణ ప్రగతి నిధుల మంజూరుకై విజ్ఞప్తి చేశారు. మంత్రి శ్రీ అజహరుద్దీన్ ని కలిసి నియోజకవర్గ యువత కోసం క్రీడా మైదానాల (స్టేడియం) ఏర్పాటు, క్రీడా మౌలిక సదుపాయాల కల్పన మరియు మైనారిటీ సంక్షేమ నిధులపై చర్చించారు అంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్ లోని తెలంగాణ సెక్రటేరియట్ నందు అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్య బాధితుల నుంచి స్వీకరించిన ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ఆ విభాగంలో సంబంధిత అధికారులకు అందజేశారు నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్న తరుణంలో ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయంతో పాటు నిమ్స్ ఆసుపత్రిలో విలువైన వైద్యం ఉచితంగా అందిస్తున్నట్టు పేర్కొన్నారు ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యత అని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు....

# అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా,జూన్ 11, 2026:** ఇంటింటికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకంలో భాగంగా త్రాగునీటి సరఫరా సంబంధిత పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపరచడమే అమృత్ 2.0 పథకం ప్రధాన లక్ష్యమని, పనులలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య శాఖ ఈఈ, డీఈఈ లతో మాట్లాడి పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల అమలులో సమన్వయం పెంచి, అవసరమైన యంత్రాంగం, సిబ్బందిని సమకూర్చి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. అమృత్ 2.0 పనుల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్, ప్రజారోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# Bheemaram(వీ)కొత్తపల్లిలో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** భీమారం మండలం కొత్తపల్లిలో సర్పంచ్ దుర్గం తిరుపతి ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఊరు పోచమ్మ దేవాలయం నుంచి అస్నాద్ శివారు వరకు ఉపాధి హామీ పథకం కింద రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, ఎంపీవో సతీష్ రెడ్డి, ఏపీవో జీనత్, ఉప సర్పంచ్ జనార్ధన్, కార్యదర్శి వసుంధర వార్డ్ సభ్యులు , నాయకులు,, ఆకుదారి శంకర్ లింగాల మహేందర్ భోగి రవీందర్ కళ్యాణ్, బండం నరేందర్ , పోచిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ .

**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు నియోజకవర్గం జూన్ 11 :** పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ యార్డును ఈరోజు ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం , వైస్ చైర్మన్ మదాస్ రాజశేఖర్ మరియు బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రూ.20.46 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 172 నూతన దుకాణాల సముదాయం పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పటాన్చెరు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మార్కెట్ యార్డును ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మేకల మండి, చేపల మార్కెట్ ఏర్పాటుతో పాటు ఆధునిక స్లాటర్ హౌస్, ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ ప్రాంగణంలో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టి రైతులు, వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ , మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ , మార్కెట్ డీఈ రవీంద్ర , మార్కెట్ కార్యదర్శి సునీల్ , శ్రీధర్ చారి , వంగరి అశోక్ , చందు , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పారదర్శకంగా చేపట్టాలి



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**పోరు తెలంగాణ ప్రతినిధి, మంచిర్యాల జిల్లా,జూన్ 11, 2026:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బూత్ స్థాయి ఏజెంట్ల శిక్షణ కార్యక్రమానికి మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు ప్రక్రియను నిబంధనల మేరకు నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహనతో పని చేసి ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 'ప్రధానమంత్రి పోషణ్' పథకం శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలోని ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన వంట సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణలో పాల్గొని పరిశుభ్రతతో కూడిన, రుచికరమైన, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాల్సిన అవసరాన్ని వివరించారు. మధ్యాహ్న భోజన నిర్వహణలో చిన్న అంశాల విషయంలో కూడా నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. వంట కార్మికుల సమస్యలు, పాఠశాలల వారీగా ఉన్న అవసరాలు, సవాళ్లపై వివరాలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల ప్రవేశాల పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించి పాఠశాల అభివృద్ధిని సామూహిక బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం తాండూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు మరుగుదొడ్డి నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ముసుగులో ఓటర్ల తొలగింపు ప్రజాస్వామ్య విరుద్ధం

ఎంపీ గడ్డం వంశీకృష్ణ





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని గద్దెరాగడి వీచీ= గార్డెన్స్‌లో నిర్వహించిన ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితా (SIR) పై బూత్ లెవల్ ఏజెంట్ల (BLA) అవగాహన శిక్షణ కార్యక్రమంలో కార్మిక, మైనింగ్ మరియు ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, దేశంలో సిట్టింగ్ స్థానాల్లో ప్రతిపక్ష పార్టీలను బలహీనపరిచే ఉద్దేశంతోనే బీజేపీ ప్రభుత్వం SIR ముసుగులో ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. రాజ్యాంగబద్ధంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌ను ఎంపిక చేసినప్పటికీ, ఆమె నామినేషన్‌ను తిరస్కరించడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని విమర్శించారు. అలాగే నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీల వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువత ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, రాష్ట్రవ్యాప్తంగా 120 స్కిల్ సెంటర్ల ద్వారా 25 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. టామ్‌కామ్ (TOMCOM) ద్వారా మరో 10 వేల మంది యువతకు జర్మనీలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు. చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి విశేషంగా కృషి చేస్తున్నారని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వామ్మో వచ్చే 5 ఏళ్లలో బంగారం ధర అంత పెరుగుతుందా ఈ లెక్కలు చూస్తే మైండ్ బ్లాంకే..



బంగారం అంటే భారతీయులకు ఆదుకునే నిజమైన నేస్తం. ప్రస్తుతం బంగారం ధరలు కొంత తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకుంటున్న సామాన్యులకు.. డాయిష్ బ్యాంక్ షాకింగ్ నివేదిక ఇప్పుడు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వచ్చే ఐదేళ్లలో బంగారం ధర ఏకంగా 80 శాతం పెరగబోతోందన్న అంచనాలు గుబులు రేపుతున్నాయి. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.. బంగారం.. భారతీయులకు కేవలం ఒక ఆభరణం మాత్రమే కాదు, ఒక సురక్షితమైన పెట్టుబడి. గత కొన్ని నెలలుగా ఒక నిర్దిష్ట పరిధిలోనే కదులుతున్న బంగారం ధరలు, త్వరలోనే రాకెట్ వేగంతో దూసుకెళ్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జర్మనీకి చెందిన అంతర్జాతీయ పెట్టుబడి బ్యాంక్ డాయిష్ బ్యాంక్ విడుదల చేసిన తాజా నివేదిక ఇప్పుడు ప్రపంచ మార్కెట్లలో ప్రకంపనలు సృష్టిస్తోంది. గత ఏడాది అక్టోబర్ నుండి ఈ ఏడాది జనవరి వరకు ప్రతిరోజూ కొత్త రికార్డులను సృష్టించిన బంగారం ధరలు, ఆ తర్వాత కొంత తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం చెన్నై మార్కెట్‌లో 8 గ్రాములు బంగారం ధర రూ.1.20 లక్షల లోపే ఉంది. అయితే ఇది కేవలం తుఫాను ముందు వచ్చే నిశబ్దం మాత్రమేనని డాయిష్ బ్యాంక్ అంచనా వేస్తోంది. వచ్చే ఐదేళ్లలో బంగారం ధర ఏకంగా 80 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఆ బ్యాంక్ విశ్లేషించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక ఔన్స్ బంగారం ధర సుమారు 4,600 డాలర్లుగా ఉంటే, అది ఐదేళ్లలో 8,000 డాలర్లకు చేరుకుంటుందని ఈ నివేదిక సారాంశం. ఈ లెక్కన మన దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.15, 093 ఉండగా, అది భవిష్యత్తులో రూ. 25,000 వరకు వెళ్లవచ్చు. అంటే ఒక 8 గ్రాములు బంగారం ధర రూ. 2 లక్షల భారీ మైలురాయిని చేరుకోవడం ఖాయమని తెలుస్తోంది.

**ధరలు ఎందుకు పెరుగుతాయి?**

కేంద్ర బ్యాంకుల బంగారు వేట

ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు తమ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటాను భారీగా పెంచుకోనున్నాయి. ప్రస్తుతం ఉన్న 30శాతం నుండి 40శాతం వరకు నిల్వలను పెంచుకోవాలని బ్యాంకులు భావిస్తున్నాయి. దీనివల్ల మార్కెట్‌లో బంగారం కొనుగోళ్లు విపరీతంగా పెరిగి, ధరలకు రెక్కలు వస్తాయి.


**డాలర్‌కు ప్రత్యామ్నాయంగా..**

అమెరికా వంటి దేశాలు విధిస్తున్న ఆర్థిక ఆంక్షల నుండి రక్షణ పొందేందుకు అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నాయి. అమెరికా డాలర్ నిల్వలను 60శాతం నుండి 40శాతంకి తగ్గించుకుని, ఆ నిధులతో సురక్షితమైన బంగారాన్ని కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నాయి.

**కొత్త దేశాల మధ్య పోటీ**

గతంలో కేవలం భారత్, చైనా, రష్యా, టర్కీలు మాత్రమే బంగారం కొనుగోళ్లలో ముందుండేవి. కానీ ఇప్పుడు కజకిస్తాన్, సౌదీ అరేబియా, ఖతార్ వంటి దేశాలు కూడా భారీ ఎత్తున బంగారాన్ని నిల్వ చేయడం ప్రారంభించాయి. ఈ కొత్త దేశాల పోటీ కూడా ధరల పెరుగుదలకు ప్రధాన కారణం కానుంది.కాగా అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఆర్థిక మార్పుల దృష్ట్యా, బంగారం వైపు ప్రపంచం మొత్తం చూపు సారిస్తోంది. ఐదేళ్లలో బంగారం ధర 80శాతం పెరుగుతుందన్న అంచనాలు నిజమైతే, సామాన్యులకు పసిడి ఆభరణాలు మరింత భారమయ్యే అవకాశం ఉంది. కానీ పెట్టుబడి కోణంలో చూసే వారికి మాత్రం ఇది ఒక గొప్ప అవకాశంగా మారనుంది.

## పీపీఎఫ్ ఎం ఎన్‌పీఎస్ అధిక ఆదాయం రావాలంటే ఎందులో పెట్టుబడి పెట్టాలి..?



డబ్బులు పొదుపు చేసుకుని పెద్ద మొత్తంలో ఆదాయం పొందాలనుకునేవారికి కేంద్ర ప్రభుత్వం అనేక సేవింగ్స్ స్కీమ్‌ను అందుబాటులోకి తెచ్చింది. వీటిల్లో మీ డబ్బును పెట్టుబడి పెట్టడం వల్ల మంచి రిటర్న్స్‌తో పాటు కేంద్ర ఆధ్వర్యంలో నడిచే పథకాలు కావడంతో మీ సొమ్ముకు భద్రత కూడా ఉంటుంది.కేంద్ర ప్రభుత్వం అనేక పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే మీ స్కీముల్లో వడ్డీ అధికంగా ఉంటుంది. అలాగే ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా చాలానే ఉంటాయి. దీంతో కేంద్ర ప్రభుత్వ పొదుపు పథకాల్లో చాలామంది తమ డబ్బులు పొదుపు చేసుకుంటారు. వీటిల్లో బాగా పాపులర్ అయిన స్కీమ్స్ ఏంటంటే.. పబ్లిక్ ప్రావిడెంట్(ఫ్రాఫ్), నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఫ్రూ). వీటిల్లో ఏందులో పెట్టుబడి పెడితే మంచిదనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.

### ఎన్‌పీఎస్ వల్ల ప్రయోజనాలు

నేషనల్ పెన్షన్ సిస్టమ్(NPS) ఒక పదవీ విరమణ పింఛన్ పథకం. మీరు ఇప్పుడు డబ్బులు పెట్టుబడి పెడితే పదవీ విరమణ తర్వాత పెన్షన్ పొందుతారు. పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత, స్థిరమైన నిధి కోరుకునునేవారికి ఇది మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. పదవీ విరమణ తర్వాత అధిక రాబడి కావాలనుకునేవారు ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. మీరు పొదుపు చేసే డబ్బులు చక్రవడ్డీ ప్రభావంతో మరింతగా పెరుగుతాయి. కేవలం పదవీ విరమణ తర్వాత మాత్రమే వీటిని మీరు తీసుకోవచ్చు. పెట్టుబడి పెట్టిన 10 సంవత్సరాల తర్వాత కొన్ని కారణాల వల్ల మాత్రమే పాక్షికంగా విత్ డ్రా చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. అయితే ఎన్‌పీఎస్‌లో ట్యాక్స్ మినహాయింపులు చాలానే ఉన్నాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961లోని సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపులు పొందవచ్చు. ఇక సెక్షన్ 80సీసీడీ(1బీ) కింద అదనంగా మరో రూ.50 వేలు పన్ను మినహాయింపు ఉంటుంది. 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. 60 ఏళ్లు వచ్చాక పెన్షన్ నిధిలో 60 శాతం ఒకేసారి తీసుకోవచ్చు.

### పీపీఎఫ్ అంటే ఏంటి..?

ఇక పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ చాలా పాపులర్ అయిన పథకం. ఈ స్కీమ్‌లో కూడా చక్రవడ్డీ ద్వారా పెట్టుబడిపై హామీతో కూడిన రాబడి పొందవచ్చు. పీపీఎఫ్ వడ్డీ రేటు ప్రస్తుతం 7.1 శాతం ఉంది. రిస్క్ లేని పెట్టుబడి కోరుకునేవారికి ఇది మంచి పథకం. అయితే దీనికి 15 సంవత్సరాల లాక్ ఇన్ పీరియడ్ ఉంటుంది. దీంతో మధ్యలో తీసుకోవడానికి కదరదు. కానీ రుణ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. దీర్ఘకాలంలో అధిక రాబడి, రిస్క్ లేని సొమ్ము కావాలనుకునేవారికి ఇది మంచి పథకం. అలాగే మీరు దీని ద్వారా సంపాదించిన వడ్డీపై ఎలాంటి ట్యాక్స్ ఉండదు. ఇక సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలు ఉన్నాయి. ఏడాదికి రూ.500 నుంచి రూ.1.5 లక్షల వరకు ఎంత అయినా పెట్టుబడి పెట్టుకోవచ్చు. మూడు సంవత్సరాల తర్వాత రుణం తీసుకోవచ్చు. ఇక ఐదేళ్ల తర్వాత పాక్షికంగా విత్ డ్రా చేసుకోవచ్చు.

## ఏసీ ఇన్‌స్టాల్ చేస్తున్నారా? ఈ చిన్న తప్పు చేశారంటే భారీ ప్రమాదంలో పడే ఛాన్స్..!




వేసవి కాలంలో ఏసీ కొనుగోలు చేయడం ఒక ఎత్తు అయితే, దానిని సరిగ్గా ఇన్‌స్టాల్ చేయించడం మరో ఎత్తు. చాలా మంది తక్కువ ధరలో దొరికే టెక్నీషియన్లతో ఏసీ అమర్పిస్తుంటారు. అయితే, స్ప్లిట్ ఏసీ ఇన్‌స్టాలేషన్ సమయంలో పైపుల అమరికలో చేసే చిన్న పొరపాట్లు మీ ఏసీ పనితీరును దెబ్బతీస్తాయి. పైపుల విషయంలో జరిగే ముఖ్యమైన పొరపాట్లు ఏంటో తప్పనిసరిగా తెలుసుకోండి. స్ప్లిట్ ఏసీ (Split AC) ఇన్‌స్టాలేషన్ సమయంలో చేసే చిన్న పొరపాట్లు భవిష్యత్తులో పెద్ద ఖర్చులకు, ఏసీ పాడవడానికి దారితీస్తాయని సాంకేతిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏసీ అమర్చేటప్పుడు పైపుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాధారణంగా జరిగే పొరపాట్ల గురించి తప్పక అవగాహన కలిగి ఉండాలని చెబుతున్నారు. ఏసీ ఇన్‌స్టాలేషన్‌లో తప్పనిసరిగా పాటించాల్సిన నియమాలు, సరైన పద్ధతి ఏంటో ఇక్కడ చూద్దాం... బెండింగ్ సమస్య: ఇండోర్ యూనిట్ నుండి అవుట్‌డోర్ యూనిట్‌కు వెళ్లే కాపర్ పైపులను అమర్చేటప్పుడు వాటిని షార్ప్ కార్నర్లలో విపరీతంగా వంచుతుంటారు. ఇలా చేయడం వల్ల పైపుల లోపల ఉండే ఫ్రియాన్ గ్యాస్ ప్రవాహానికి ఆటంకం కలుగుతుంది. ఇది కంప్రెసర్ పైన అదనపు భారాన్ని పెంచి, ఏసీ కూలింగ్‌ను తగ్గిస్తుంది డ్రెయిన్ పైపు వాలు (Slope): ఏసీ నుండి వెలువడే నీరు బయటకు వెళ్లడానికి డ్రెయిన్ పైపును ఉపయోగిస్తారు. ఈ పైపుకు సరైన వాలు లేకపోతే నీరు వెనక్కి వచ్చి ఇండోర్ యూనిట్ నుండి గదిలో కారుతుంది. దీనివల్ల గోడలు పాడవడమే కాకుండా ఏసీ బోర్డులో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంది. ఇన్సులేషన్ లోపాలు: కాపర్ పైపులకు చుట్టే ఫోమ్ ఇన్సులేషన్ సరిగ్గా లేకపోతే, పైపుల మధ్య వేడి చేరి కూలింగ్ సామర్థ్యం తగ్గుతుంది. గాలి చొరబడకుండా పైపులను పూర్తిగా కవర్ చేయడం ముఖ్యం. అవుట్‌డోర్ యూనిట్ దూరం: ఇండోర్, అవుట్‌డోర్ యూనిట్ల మధ్య దూరం వీలైనంత తక్కువగా ఉండాలి. పైపు పొడవు పెరిగే కొద్దీ కంప్రెసర్ ఎక్కువ శక్తిని వినియోగించుకుంటుంది. దీనివల్ల కరెంట్ బిల్లు పెరుగుతుంది. ఏసీ ఇన్‌స్టాలేషన్ సమయంలో ఎల్లప్పుడూ నిపుణులైన టెక్నీషియన్లను సంప్రదించాలి. పైపుల జాయింట్ల వద్ద లీకేజీలు లేకుండా చూసుకోవడం, గ్యాస్ ప్రెజర్ చెక్ చేయడం ద్వారా ఏసీ ఎక్కువ కాలం మన్నుతుంది. ఈ చిన్న జాగ్రత్తలు మీ జేబుకు చిల్లు పడకుండా కాపాడతాయి.

## క్రెడిట్ కార్డులు వాడేవారికి భారీ గుడ్ న్యూస్ గడువు తేదీ ముగిసినా జరిమానాలు ఉండవ్ ఆర్బీఐ డెసిషన్




మీరు క్రెడిట్ కార్డులు వాడుతున్నారా..? బిల్లు చెల్లించడంలో ఆలస్యం చేస్తున్నారా..? బిల్లు సమయంలోపు కట్టకపోతే మీకు భారీగా జరిమానాలు విధిస్తున్నారా..? అయితే ఇక నుంచి ఆ టెన్షన్ అక్కర్లేదు. మూడు రోజుల పాటు మీకు గ్రేస్ పీరియడ్ ఇవ్వనున్నారు. ఈ మేరకు ఆర్బీఐ కొత్త రూల్స్ తీసుకొచ్చింది. క్రెడిట్ కార్డులు వాడేవారికి భారీ గుడ్ న్యూస్. క్రెడిట్ బిల్లులకు ఆర్బీఐ మూడు రోజుల గ్రేస్ పీరియడ్ నిబంధన విధించింది. దీంతో మీ క్రెడిట్ కార్డు బిల్లు గడువు తేదీ ముగిసినా మూడు రోజుల వరకు మీకు టైమ్ ఉంటుంది. ఈ మూడు రోజుల వరకు ఎలాంటి అదనపు ఛార్జీలు, ఆలస్యపు రుసుంలు విధించరు. ఈ మేరకు ఆర్బీఐ కొత్త నిబంధనలను బ్యాంకులు, క్రెడిట్ కార్డులు జారీ చేసే ఆర్థిక సంస్థలకు విధించింది. ఆర్బీఐ సవరణ ఆదేశాలు-2026 ద్వారా ఈ నిబంధనలను అమలు చేయనుంది. క్రెడిట్ బిల్లు గడువు తేదీ ముగిశాక కార్డుదారుడికి వెంటనే ఆలస్య రుసుంలు విధించడానికి వీల్లేదు. మూడు రోజుల సమయం ఇవ్వాలి. ఆ తర్వాత ఛార్జీలు విధించవచ్చు.

**మూడు రోజుల గ్రేస్ పీరియడ్**

క్రెడిట్ కార్డు బిల్లు డ్యూ డేట్ ముగిశాక మూడు రోజుల వరకు గ్రేస్ పీరియడ్ ఉంటుంది. ఆ తర్వాత కూడా చెల్లించకపోతే గడువు దాటినట్లు ఆర్థిక సంస్థలు పరిగణించాలి. మూడు రోజుల తర్వాతనే లేట్ ఫీజులు, ఇతర జరిమానాలు విధించాలి. కార్డ్ జారీదారుల రిపోర్టింగ్, ఛార్జీలలో స్థిరత్వాన్ని తీసుకొచ్చేందుకు ఇది సహాయపడుతుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ రూల్స్ అమల్లోకి రానున్నాయి. వినియోగదారుల ఛార్జీలను లెక్కించడం, కార్డు జారీదారుల జాప్యాలను నివేదించడంలో ప్రమాణీకరించడమే లక్ష్యంగా ఈ కొత్త నియమాలు తీసుకొచ్చారు. ఇక లేట్ ఫీజులు లెక్కించే విధానాన్ని కూడా ఆర్బీఐ కఠినతరం చేసింది. గడువు తేదీ ముగిశాక చెల్లించని బకాయి మొత్తంపై మాత్రమే ఛార్జీలు విధించాల్సి ఉంటుంది. నెలవారీ స్టేట్‌మెంట్ మొత్తం బకాయిపై విధించకూడదు.

**ఆర్బీఐ కీలక ఆదేశాలు**

చెల్లించని బ్యాలెన్స్‌కు మాత్రమే కార్డుదారులకు లేట్ ఫీజులు విధించాలి. ఇప్పటివరకు బ్యాంకులతో పాటు క్రెడిట్ కార్డులను జారీ చేసే ఆర్థిక సంస్థలు గడువు తేదీ ముగిసిన తర్వాతి రోజు నుంచే ఛార్జీలను విధిస్తున్నాయి. దీని వల్ల కస్టమర్లపై భారం పడుతోంది. సిబిల్ స్కోర్ తగ్గడంతో పాటు కస్టమర్లపై ఆలస్యపు రుసుంల వల్ల అదనపు భారం పడుతుంది. ఇప్పుడు వీటిపై ఆర్బీఐ కస్టమర్లకు ఊరట కలిగించింది. మూడు రోజుల గ్రేస్ పీరియడ్ నిబంధన వల్ల ఆలస్యంగా చెల్లించినా లేట్ ఫీజులు అనేవి ఉండవు. క్రెడిట్ కార్డు బిల్లు టైమ్‌కు చెల్లించకపోతే బ్యాంకులు పెద్ద మొత్తంలో జరిమానాలు విధిస్తున్నాయి. దీని వల్ల కస్టమర్లు నష్టపోతున్నారు. ఈ కొత్త రూల్స్‌తో కస్టమర్లకు ఊరట కలగనుంది.

## ట్రైన్ టికెట్‌పై ఎ1,ఙా1 అనే కోడ్‌లు ఉన్నాయా..? వీటి వెనుక ఉన్న అసలు అర్థం ఏంటంటే..?




ప్రతీఒక్కరూ ఒక్కసారైనా ట్రైన్‌లో ప్రయాణించి ఉంటారు. ట్రైన్ జర్నీ చేసేందుకు చాలామంది ఇష్టపడతారు. అయితే రైళ్లల్లో ప్రయాణించే సమయంలో టికెట్ నుంచి కోచ్‌లపై ఉండే నెంబర్ల వరకు చాలా విషయాల్ను మీకు ప్రత్యేకంగా కనిపిస్తాయి. వీటికి అర్థం తెలియక చాలామంది పట్టించుకోడం మానేస్తారు. దేశంలో తరచూ లక్షలాది మంది రైళ్లల్లో ప్రయాణిస్తున్నారు. దేశ నలుమూలలకు రైల్వే కనెక్టివిటీ వ్యాపించి ఉంది. ప్రపంచంలోనే అతి పెద్ద రైల్వే నెట్‌వర్క్ భారతదేశం కలిగి ఉంది. ఇప్పుడు వందే భారత్ లాంటి వేగంతో ప్రయాణించే, సౌకర్యంతో కూడుకున్న రైళ్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. ట్రైన్లలో ప్రయాణించేటప్పుడు అనేక విషయాలు మనకు ప్రత్యేకంగా కనిపిస్తాయి. ట్రైన్‌పై ఉండే బోర్డుల నుంచి నెంబర్ల వరకు అనేక విషయాలు మనకు ఆసక్తిని కలిగిస్తాయి. అదే విధంగా ట్రైన్ టికెట్లపై  అని రాసి ఉంటాయి. దీని వెనుక అర్థం ఏంటనే విషయం చాలామందికి తెలియదు. అసలు వీటికి అర్థం ఏంటి.? ఇది దేనిని సూచిస్తాయి అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

**ఫస్ట్ క్లాస్ ఏసీ కోడ్‌లు ఇవే..**

టికెట్లపై  అని ఉంటే అది ఏపీ ఫస్ట్ క్లాస్ అని అర్థం. దూరపు ప్రాంతాలకు వెళ్లే ట్రైన్లలో ఈ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. బోగీలపై ఎ1 అని ఉంటాయి. వీటిల్లో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. విమానం ధరలకు సమానంగా ఈ కోచ్‌ల ఛార్జీ ఉంటుంది. ఇక టికెట్‌తో పాటు భోజనం కూడా అందిస్తారు. విశాలవంతమైన ప్రదేశం, రీడింగ్ లైట్లు, ఛార్జింగ్ పాయింట్లు, బెల్ సిస్టమ్, బెడ్ షీట్లు వంటి ఇందులో ఉంటాయి. ఇక ట్రైన్‌లో రెండు ఏసీ ఫస్ట్ క్లాస్ కోచ్‌లు ఉంటే ఎ1, ఎ2గా పిలుస్తారు. ఫస్ట్ క్లాస్ ఏసీ కోచుల్లో కూపే, క్యాబిన్ అనేవి ఉంటాయి. కూపే అంటే ఇద్దరు ప్రయాణికులకు ప్రత్యేకంగా కంపార్ట్‌మెంట్ ఉంటుంది. ఇక క్యాబిన్ అంటే నలుగురు ప్రయాణికులు ఉంటారు. చార్ట్ ప్రిపేర్ అయ్యే సమయంలో ఏది కేటాయించాలనేది అధికారులు నిర్ణయిస్తారు.

**స్లీపర్ కోచ్‌లపై..**

అని మీ టికెట్, కోచ్‌లపై ఉంటే అది టూ టైర్ ఏసీ కోచ్‌లని అర్థం. ఇందులో కేవలం కర్టెన్లు మాత్రమే ఉంటాయి. ప్రతీ సెక్షన్‌లో 6 బెర్త్‌ల వరకు ఉంటాయి. ఇక అని ఉంటే అవి ఏసీ త్రీ టైర్ కోచ్‌లని అర్థం. ప్రతీ సెక్షన్‌లో ఎనిమిది బెర్త్‌లు అనేవి ఉంటాయి. ఇక అని ఉంటే అవి సాధారణ స్లీపర్ కోచ్‌లని అర్థం. ఇవి నాన్ ఏసీ కోచ్‌లు. ఇక జజ అంటే ఏసీ చైర్ కార్ అని అర్థం. అంటే వీటిల్లో ఏసీ సౌకర్యం ఉంటుంది. అయితే కూర్చోని ప్రయాణించాల్సి ఉంటుంది. శతాబ్ది రైళ్లల్లో ఈ కోచ్‌లు ఉంటాయి.

## మే 1 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా..?





దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మే 1 నుంచి పెరగనున్నాయా..? అంటే కేంద్రం నో అనే చెబుతోంది. ప్రస్తుతానికి ధరలను పెంచే ఆలోచన లేదని స్పష్టం చేసింది. కానీ హర్మూజ్ జలసంధి వద్ద సరుకు రవాణా నిలిచిపోయింది. అంతేకాకుండా ముడి చమురు ధరలు కూడా పెరిగాయి.

దేశంలో పెట్రోల్ కొరత ఏర్పడనుందనే వార్తల క్రమంలో బంక్‌లు వద్ద వాహనదారులు కిలోమీటర్ల మేర క్యూ కడుతున్నారు. దీంతో బంక్‌ల వద్ద రద్దీ పెరగ్గా.. ముందుగానే పెట్రోల్, డీజిల్ నింపుకునేందుకు వాహనదారులు బారులు తీస్తున్నారు. దీంతో కొన్ని అవుట్‌లెట్ల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారుల్లో ఆందోళన నెలకొంది. ఈ కారణంతో మే 1 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయనే ప్రచారం నడుస్తోంది.

**1 / 5**

హర్మూజ్ జలసంధి వద్ద అనిశ్చితి, అస్థిర పరిస్థితుల క్రమంలో మే 1 నుంచి ఇంధన ధరలు పెరుగుతాయనే చర్చ తెరపైకి వచ్చింది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కూడా ముగియడంతో వచ్చే నెల 1 నుంచి ధరలను కేంద్ర ప్రభుత్వం వచ్చే అవకాశముందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రూ.25 నుంచి రూ.28 వరకు ధరలు పెరగొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై కేంద్రం స్పందించి క్లారిటీ ఇచ్చింది.

**2 / 5**



పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ప్రసక్తే లేదని, ప్రస్తుతం అలాంటి ప్రతిపాదన తమ వద్ద లేదని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వశాఖ తెలిపింది. ఇంధన ధరల పెంపుపై తక్షణ ప్రణాళికలు ఏమీ లేవని, పెట్రోల్, డీజిల్ నిల్వలు తగినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేసింది. దీని వల్ల వాహనదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, సరఫరా వ్యవస్థ స్థిరంగా ఉందని పేర్కొంది.

**3 / 5**

ఇక దేశీయ ఎల్పీజీ, పీఎన్‌జీ, సీఎన్‌జీ రవాణా సరఫరా కూడా 100 శాతం జరుగుతుందని, కమర్షియల్ గ్యాస్ సరఫరా కూడా 70 శాతం వరకు పునరుద్దరించబడిందని కేంద్రం ఓ ప్రకటనలో




తెలిపింది. హాస్పిటల్స్, విద్యాసంస్థలు, ఫార్మా, ఉక్కు, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ప్రాతిపదికన ఎల్పీజీ సరఫరా జరుగుతుందని క్లారిటీ ఇచ్చింది. 5 కేజీల సిలిండర్ వల్ల వలస కార్మికులకు ప్రయోజనం జరుగుతుందని పేర్కొంది.

**4 / 5**

అయితే ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం మొదలైనప్పటి నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయనే ప్రచారం జరుగుతోంది. అయితే ఏప్రిల్ 23వ తేదీన కేంద్రం స్పందిస్తూ.. ఆ వార్తలను కొట్టిపారేసింది. తాజాగా మరోసారి ఖండించగా.. కానీ హర్మూజ్ జలసంధి వద్ద సరుకు రవాణా నిలిచిపోడం, ముడి చమురు ధరలు పెరగడంతో.. దేశంలో ఇంధన ధరలు పెరగొచ్చనే ప్రచారం నడుస్తోంది.

## యూపీఐ పేమెంట్స్‌కు పిన్ అక్కర్లేదు.. ఫింగర్ ప్రింట్ ద్వారా చేయొచ్చు.. ఎనేబుల్ చేసుకోండిలా..?






ఇక నుంచి మీరు యూపీఐ పేమెంట్స్ చేయాలంటే పిన్ నెంబర్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేదు. తక్కువ మొత్తంలో చేసే లావాదేవీలకు కేవలం మీ ఫింగర్ ప్రింట్ ఎంటర్ చేస్తే సరిపోతుంది. లేదా ఫేస్ రికగ్నిషన్ విధానంలో పేమెంట్ చేయవచ్చు. ఈ మేరకు కొత్త ఫీచర్ వచ్చేసింది.

యూపీఐ చెల్లింపులు చేసేవారికి బిగ్ రిలీఫ్ దక్కింది. ఇప్పటివరకు యూపీఐ ట్రాన్సాక్షన్లను చేయాలంటే పిన్ అవసరం పడేది. యూపీఐ యాప్స్ ద్వారా డబ్బులు బదిలీ చేయాలన్నా, బ్యాలెన్స్ చెక్ చేయాలన్నా నాలుగు లేదా ఆరు అంకెల పిన్ ఎంటర్ చేయాల్సి వచ్చేది. కానీ ఇక నుంచి తక్కువ మొత్తంలో చేసే లావాదేవీలకు యూపీఐ పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేదు. కేవలం మీ బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా పేమెంట్స్ చేయవచ్చు.






**1 / 5**

మీ ఫోన్‌లో మీరు సెక్యూరిటీ కోసం ఫింగర్ ప్రింట్ లేదా ఫేస్ రికగ్నిషన్ సెట్ చేసుకుంటారు. వాటి ఆధారంగా మీరు పేమెంట్స్ చేయవచ్చు. రూ.5 వేల వరకు చేసే లావాదేవీలకు ఇది వర్తిస్తుంది. ఇప్పటివరకు రిసీవర్ బ్యాంక్ అకౌంట్, యూపీఐ నెంబర్ లేదా యూపీఐ ఐడీ సెలక్ట్ చేసుకున్నా అమౌంట్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత పిన్ నెంబర్ నమోదు చేస్తే పేమెంట్ కంప్లీట్ అయ్యేది.

**2 / 5**

ఇక నుంచి పిన్ నెంబర్ స్థానంలో మీ ఫింగర్ ప్రింట్ లేదా ఫేస్ రికగ్నిషన్ ధృవీకరించాల్సి ఉంటుంది. అనంతరం పేమెంట్ పూర్తవుతుంది. దీని వల్ల ట్రాన్సాక్షన్లు వేగంగా పూర్తవ్వడంతో పాటు సురక్షితంగా చేసుకోవచ్చు. యూపీఐ పిన్ వేరేవారికి తెలిసే ఛాన్స్ ఉంటుంది. దీని వల్ల మోసాలు జరగవచ్చు. అయితే మీ బయోమెట్రిక్స్‌ను ట్యాపరింగ్ చేయడం కష్టం. దీని వల్ల డిజిటల్ లావాదేవీలకు భద్రత ఉంటుంది.

**3 / 5**

ఇప్పుడు అన్ని యూపీఐ యాప్స్, బ్యాంకింగ్ యూప్స్‌లో ఈ సౌకర్యం అందుబాటులో వచ్చింది. మీరు యూపీఐ యాప్స్‌లోకి వెళ్లి మీ బ్యాంక్ అకౌంట్‌ను సెలక్ట్ చేసుకున్నాక బయోమెట్రిక్ వివరాల ఆధారంగా పేమెంట్స్ చేసే ఆప్షన్ ఎనేబుల్ చేసుకోవాలి. ప్రతీ బ్యాంక్ అకౌంట్‌కు ఈ సెట్టింగ్ ఆన్ చేసుకోవాలి. దీని వల్ల మీరు యూపీఐ విధానంలో పేమెంట్ చేసే సమయంలో మీ ఫింగర్ ప్రింట్ లేదా ముఖం చూపిస్తే సరిపోతుంది.

**4 / 5**

వ్యక్తిగత బదిలీలతో పాటు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పేమెంట్ చేయడం, ఆన్ లైన్ చెక్ అవుట్‌లతో పాటు అన్ని రకరాల యూపీఐ లావాదేవీలు చేయవచ్చు. రూ.5 వేల కంటే ఎక్కువ మొత్తంలో చెల్లించాలంటే యూపీఐ పిన్ అవసరమవుతుంది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడించే బీమ్ యాప్‌తో పాటు బ్యాంకింగ్, ఇతర అన్ని యూపీఐ ఫ్లాట్‌ఫామ్స్‌లో ఈ ఆప్షన్ అందుబాటులోకి వచ్చింది.